# రేపటి నుంచి గురుపౌర్ణమి వేడుకలు

- అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం
- బాబా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్ శ్యామ్‌కుమార్



గురుపౌర్ణమి వేడుకల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్ శ్యామ్‌కుమార్, మాజీ చైర్మన్ గుండ మల్లయ్య

ఎల్బీనగర్, జూలై 18: దక్షిణ షిర్డీగా బాసిల్లుతున్న దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలను 20 వ తేదీ నుంచి 22 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు సంస్థాన్ ట్రస్టు చైర్మన్ శ్యామ్‌కుమార్, మాజీ చైర్మన్ గుండ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి రఘుకుమార్ తెలిపారు. దేవాలయ ట్రస్టు ప్రతినిధులతో కలిసి గురువారం సాయిబాబా దేవాలయం ప్రాంగణంలో విలేకరుల సమావేశం నిర్వహించి గురు పౌర్ణమి పర్వదినం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుపౌర్ణమి పర్వదినం ఆదివారం వస్తున్నందున సుమారు లక్షకు పైగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని వారు తెలిపారు. అందుకు అనుగుణంగా దేవాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గురు పౌర్ణమి పర్వదినం రోజున ఆలయానికి రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా మంత్రులను, అధికారులను, వీఐపీలను ఆహ్వానిస్తున్నామని అందుకు అనుగుణంగా ఆలయం వద్ద బందోబస్తుతో పాటుగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాబా వారిని దర్శించుకునే విధంగా చూస్తామన్నారు. నిత్యాన్నదాన పథకంలో ఉన్న వారికి పీఆర్‌ఓ కార్యాలయం నుంచి నేరుగా బాబా వారిని దర్శించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆలయానికి రెండు వైపులా చెప్పుల స్టాండ్స్, తాగునీటిని అందించే కేంద్రాలు, ఎవరికైనా ఎలాంటి ఇబ్బంది కలిగిన, అనారోగ్య పరిస్థితులు తలెత్తితే ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను కూడా అందుబాటులో ఉంచుతామని వారు తెలిపారు. బాబా ఆలయం వెనుక భాగంలో భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని, రెండు ప్రాంతాల్లో భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. దేవాలయంలో 108 కళశాలతో పల్లకీ సేవ, ఆలయంలో పూల అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్యాంకుమార్, ప్రధాన కార్యదర్శి రఘుకుమార్, శంకర్‌రావు, పద్మాకర్ ఆత్రే, రాజశేఖర్, కిరణ్‌లతో పాటుగా ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు గుండ మల్లయ్య, వనం యాదయ్య, బచ్చు గంగాధర్ పాల్గొన్నారు.

**ఫణిగిరి సాయిసన్నిధి ఆలయంలో..**

చైతన్యపురి ఫణిగిరి వెంకటసాయినగర్ సాయి సన్నిధి దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ట్రస్టు చైర్మన్ నారంశెట్టి శ్రీనివాస్‌నాయుడు, వైస్ చైర్మన్ హరి శంకర్, ప్రధాన కార్యదర్శి నర్సింహ ప్రసాద్ తెలిపారు. గురు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ఉదయం, సాయంత్రం అష్టోత్తర దీపాలంకరణ, మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ, బాబా వారి రథోత్సవం నిర్వహించేందుకు అన్నిఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలిపారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న శివకుమార్ గ్రామస్తులు

కందుకూరు, జూలై 18 : ప్రభుత్వ ఉద్యోగులు నిజాయితీగా విధులను నిర్వహిస్తే ఎల్లప్పుడు మంచి గుర్తింపు ఉంటుందని ఎంఈవో మనోహర్, సిటిజన్ కౌన్సిల్ కో ఆర్డినేటర్ ఢీల్లి శివ కుమార్ అన్నారు. బదిలీపై వెళ్లిన హెడ్ హెచ్ఎం శ్రీశైలం, వెంకటస్వామి, సత్యవాణిలను శాలువాలతో సన్మానించిన అనంతరం మెమొంటోలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని తెలిపారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అబ్దుల్ రహీం, అంజయ్య, జయమాళిని, అంజళిదేవి, సరిత, విజయ,పాఠశాల చైర్మన్ సరిత పాల్గొన్నారు.

## ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**పీర్జాదిగూడ, జూలై 18:** పీర్జాదిగూడ కార్పొరేషన్ 19వ డివిజన్ బ్యాంక్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీపోచమ్మ ఆలయ ప్రారంభోత్సవం, దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలంకారం, యంత్ర ప్రతిష్ఠ, ఆరగింపు, తీర్థప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ వెంకట్‌రెడ్డి, నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

చంపాపేట, జూలై 18: లింగోజిగూడ డివిజన్ పరిధిలోని రాజేంద్ర మెమోరియల్ స్కూల్ సరూర్‌నగర్‌లో 1991-92 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం డివిజన్ పరిధిలోని కమ్యూనిటీ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ ఉపాధ్యాయులు నిర్మల, లీలావతి, ఇంద్రాణి, అరుణ్‌జ్యోతిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సంతోష్, భాస్కర్‌రెడ్డి, ముద్దరాజు, మహేందర్ గౌడ్, మధు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట, జూలై 18: బోనాల ఉత్సవాల నేపథ్యంలో మూసారాం బాగ్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను ఉత్సవాలు ప్రారంభమయ్యే లోపుగా పూర్తి చేయాలని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. డివిజన్‌లోని ఈస్ట్ ప్రశాంత్‌నగర్‌లో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను, ఆలయాల వద్ద కొనసాగుతున్న పనులను గురువారం ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయాలవద్ద మరమ్మతు, సుందరీకరణ పనులు, రహదారులపై గుంతలను పూడ్చివేత, విద్యుత్ తీగల సర్దుబాటు, పారిశుధ్య పనులు అన్ని సమన్వయంతో కొనసాగితే ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని అన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవాలు ఘనంగా జరిగేలా చూడాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సైట్ ఇంజనీర్ ఏడుకొండలు, వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్తిరెడ్డి, సంతోష్, దినేశ్, శ్రీకాంత్, బాల్‌రాజు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కోలుకోవాలని పూజలు



కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామికి పూజలు నిర్వహిస్తున్న ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి

చంపాపేట, జూలై 18: ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై ఏఐజీ హాస్పిటల్లో చేరి వైద్యం చేయించుకుంటున్న విషయం విధితమే.... ఆయన ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి గురువారం కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొంబాయి(యాదయ్య) ఏరియ కమిటీ సభ్యుడు జగదీశ్‌గౌడ్, నాయకులు చందుయాదవ్, బండారు సత్తిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి బిల్లులు రద్దు చేయాలి



రాస్తారోకో చేస్తున్న రాజీవ్ స్వగృహ సముదాయాల సీ బ్లాక్ అపార్ట్‌మెంట్ వాసులు

మన్సూరాబాద్, జూలై 18: తాగునీటి బిల్లులను రద్దు చేయాలని కోరుతూ నాగోల్ డివిజన్ బండ్లగూడలోని రాజీవ్ స్వగృహ (సహభావన టౌన్‌షిప్) సీ బ్లాక్ అపార్ట్‌మెంట్ అసోసియేషన్‌కు చెందిన ప్రజలు గురువారం బండ్లగూడ, తట్టిఅన్నారం రహదారిపై రాస్తారోకో చేపట్టి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బ్లాక్ సీ అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజీవ్ స్వగృహ సముదాయాలు సీ బ్లాక్‌లో 2023లో ఫ్లాట్లను కొనుగోలు చేశామన్నారు. తాము కొనుగోలు చేయకముందు ఉన్న వారు నీటిని వాడుకుని జలమండలికి బిల్లులు చెల్లించలేదన్నారు. సదరు పెండింగ్ బిల్లులను కట్టాలని జలమండలి అధికారులు తమకు నోటీసులు జారీ చేశారన్నారు. తాగునీటి బిల్లులు కట్టకపోతే కనెక్షన్ కట్ చేస్తామని జలమండలి అధికారులు రెడ్ నోటీసులు జారీ చేశారన్నారు. పెండింగ్ బకాయిలను తామే కడుతామని గతంలో రాజీవ్ స్వగృహ అధికారులు హామీనిచ్చి ఇప్పుడు పట్టించుకోవడం లేదన్నారు. ధర్నా విషయం తెలుసుకుని తమ సమస్యను పరిష్కరించేందుకు రాజీవ్ సృగృహ ప్రాజెక్ట్ జనరల్ మేనేజర్ చొరవ చూపారని తెలిపారు. జలమండలి ఎండీతో మాట్లాడి సమస్యను పరిష్కరింపజేస్తానని జనరల్ మేనేజర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. పెండింగ్ బకాయి ఒక కోటి పది లక్షల రూపాయల బిల్లులను వెంటనే రద్దు చేయాలని లేనిపక్షంలో అపార్ట్‌మెంట్ వాసులతో కలిసి ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. సీ బ్లాక్ అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The general public are hereby informed that Mr. K. Janardhan S/o. Mr. Kota Raju and Mr. Kota Naveen S/o. Mr. Kota Raju are proposing to mortgage the below mentioned property in favor of my client RBL Bank Ltd., having one of its office at Ameerpet, Hyderabad. That the said mortgagers states that, they are the joint owners of the said property having acquired the same under a Registered Sale Deed No.6397/2024 dated 31-05-2024. This notice is caused calling for any claims, objections whatsoever in this regard. In the event of any such claim/ objection etc., they may contact the undersigned in the below mentioned address with all relevant documents within 7 days from the date of publication of this notice. In case, no objections are received, my client will proceed further and accept the mortgage, treating that no claims, objections or disputes on the said property. Thereafter my client will proceed to accept the registration of mortgage of the property treating there are no claims, objections whatsoever for mortgaging the property.

**Schedule of Property:** All that the Independent House G+1, House Municipal No.3-72 (Old No.3-71/1) (PTIN No.11940 01224) admeasuring 60.00 Sq.yards or 50.16 Sq. mtrs.,(having plinth area Ground Floor 400.0 Sq.feet and First Floor 450.00 Sq.feet), total area 850.00 Sq.feet with R.C.C., situated at "Sri Ram Colony, Jalpally Village, Balapur Mandal, Ranga Reddy District and bounded by: North: 20' wide Road, South: Neighbour's house East: House No.3-73, West : House No.3-71

**Sd/- K. RAJA GOPAL REDDY**
**& Associate Advocates**
Flat No. 105, Sai Swaroop Apartments,
Lane beside to Hotel Central Park
Hyderaguda, Hyderabad-29
040-23210728, 9866313940

## ఎరుకల సంఘం ఎల్బీ నగర్ కన్వీనర్‌గా రవి



రవికి నియామక పత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రాజు తదితరులు

మన్సూరాబాద్, జూలై 18: తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఎల్బీనగర్ కన్వీనర్‌గా ఉండ్రాతి రవి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిన్ రాజు నియామక పత్రం అందజేశారు. మన్సూరాబాద్‌లోని ఎరుకల నాంచారమ్మకాలనీలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు లోకిన్ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, ప్రధాన కార్యదర్శి కుతాడి రవికుమార్, రాష్ట్ర కోశాధికారి వనం రమేశ్ నియామక పత్రాన్ని రవికి అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఎరుకల కులస్తుల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## హోరాహోరీగా మాన్‌సూన్ చాంపియన్‌షిప్



హైదరాబాద్, ఆట ప్రతినిధి: హైదరాబాద్ హుస్సేన్‌సాగర్ వేదికగా 15వ మాన్‌సూన్ రెగెట్టా పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. పోటీల నాలుగో రోజు గురువారం అన్ని విభాగాల్లో రెండేసి రౌండ్ల రేసులు నిర్వహించారు. బాలుర ఐఎల్‌సీ-4 విభాగంలో మధ్యప్రదేశ్‌కు చెందిన ఏకలవ్య బాతం అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఇదే కేటగిరీలో అక్షత్(మధ్యప్రదేశ్), కృష్ణదివాకర్(మైసూర్) రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. మరో వైపు అండర్-16 ఆప్టిమిస్ట్ ఫ్లీట్ విభాగంలో తెలంగాణకు చెందిన గోవర్దన్ టాప్‌లో కొనసాగుతున్నాడు. 8,9 రౌండ్ రేసుల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన గోవర్ధన్ పసిడి పతకం దిశగా దూసుకెళుతున్నాడు. రాష్ట్రానికే చెందిన దీక్షిత 9వ రేసులో 14వ స్థానం నుంచి దూసుకొచ్చి ఆశ్చర్యపరిచింది. అండర్-18 అంతర్జాతీయ 420 మిక్స్‌డ్ డబుల్స్‌లో వైష్ణవి, శ్రవణ్, తనూజ, గణేశ్ జోడీలు తొలి రెండు స్థానాలను నిలబెట్టుకున్నాయి.

# పేదల బతుకులకు రక్షణేది?

**జవహర్‌నగర్, జూలై 18:** జవహర్‌నగర్‌లో పేద ప్రజలే నివసిస్తారని, ఇండ్లల్లో పారిశుధ్య పనులు, మేస్త్రీలు, అడ్డా కూలీలే జీవనం వెళ్లదీస్తారని, ఇలాంటి పేదలు బతికే జవహర్‌నగర్‌కు రక్షణ లేకుండా పోయిందని, గంజాయి ఆగడాలు, పిచ్చి కుక్కలు స్వైర విహారం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ ఆదర్శ్‌నగర్‌కాలనీలో కుక్కల దాడిలో మరణించిన బాలుడు విహాన్ కుటుంబసభ్యులను ఫోన్‌లో పరామర్శించి, సంఘటనా స్థలాన్ని పరిశీలించిబాధిత కుటుంబసభ్యులతో ఎంపీ ఈటల మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ కుక్కల దాడిలో మరణించిన బాలుడి కుటుంబాన్ని పరామర్శించకుండా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటనలకే పరిమితం కావడం సిగ్గుచేటని, బాధిత కుటుంబసభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహేందర్‌యాదవ్, కమల్, రాజు, సంతోష్‌గుప్త, లికితయాదవ్, సన్నీ, లక్ష్మిరెడ్డి, శ్రావణ్,కాలనీవాసులు ఉన్నారు.

**ఈటలకు మాజీ ఎమ్మెల్యే సన్మానం**

**ఉప్పల్:** మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ గురువారం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు బేతి సుభాష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా ఈటలకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో శైలేష్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఫణీంద్, మహేష్‌కుమార్, శివ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కందుకూరు సంత వేలం

కందుకూరు, జూలై 18 : కందుకూరు సంతను శుక్రవారం వేలం వేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సురేందర్ గౌడ్ తెలిపారు. ఉదయం 10 గంటలకు పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపీడీఓ పంచాయతీ ప్రత్యేక అధికారి సరిత ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వ్యక్తులు ముందుగా పంచాయతీ షరతులకు లోబడి ఉండాలని పేర్కొన్నారు. రూ. 10 వేలను చెల్లించి వేలం పాటలో పాల్గొనాల్సి ఉంటుందని చెప్పారు. వేలం పాటలో పాల్గొని సంతను దక్కించుకున్న వ్యక్తి 3 రోజుల్లో 50శాతం డబ్బులను చెల్లించాల్సి ఉంటుందన్నారు. మిగతా 50 శాతం డబ్బులను డిసెంబర్ మాసం చివరి వారంలో చెల్లించేటట్లు అగ్రిమెంట్ చేసుకోవాలని తెలిపారు. పంచాయతీ నింబధనలు పాటించనట్లయితే వేలం పాటలో పాల్గొని సంతను కైవసం చేసుకున్న వ్యక్తి వేలం రద్దు చేసి రెండో వ్యక్తికి అప్పగిస్తామని తెలిపారు. ఈ వేలం పాట సంవత్సరం వరకు ఉంటుందని తెలిపారు.

## బోనాలకు ఆలయాలను సిద్ధం చేయాలి

సైదాబాద్, జూలై 18 : బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాల వద్ద అభివృద్ధి, మరమ్మతుల పనులను చేపట్టాలని అధికారులకు సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్ రెడ్డి సూచించారు. గురువారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని వివిధ ఆలయాలను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి సందర్శించిన సందర్భంగా ఆమె మాట్లాడ్డారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా ఉన్న ఆలయాలను బోనాల ఉత్సవాలకు ముస్తాబు చేయాలని, ఆలయాలకు పెయింటింగ్, ఫ్లోరింగ్ పనులు, పారిశుధ్య పనులతోపాటు ఇతర పనులను సకాలంలో పూర్తిచేయాలన్నారు. బోనాలను సమర్పించే వచ్చే మహిళలకు, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ డివిజన్ జీహెచ్ఎంసీ ఏఈ వెంకన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యం తగదు



మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్

కందుకూరు, జూలై 18: ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యం చేస్తుందని రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు దుబ్బాక రాంచందర్ తెలిపారు. మండల సీఐటీయూ కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా మండల కేంద్రంలో కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. నాల్గో రోజు కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వానికి కళ్లు తెరిపించాలని కోరారు. దీక్షలకు ఆయన సంఘీభావం తెలిపిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా నెలకు రూ. 10వేలను చెల్లిస్తానని చెప్పి నేటికి అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ఆరు నెలల నుంచి బిల్లులు లేక అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. బిల్లుల చెల్లించే వరకు మధ్యాహ్న భోజన కార్మికులకు అండగా ఉంటామని తెలిపారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నర్సింహ, మధ్యాహ్న భోజన కార్మికుల మం డల అధ్యక్షుడు శ్రీను, కార్యదర్శి ప్రభావతి, ఇందిరమ్మ, స్వాతి,హైమావతి, ప్రమీల, బాలమణి, అమృ త, మంగమ్మ, శోభ, భాగ్య మ్మ, శంకరమ్మ, సుగుణ, మంజుల, యాదమ్మ పాల్గొన్నారు.

## శివారు కాలనీల అభివృద్ధికి సహకరించాలి



జోనల్ కమిషనర్ హేమంత్‌కు సమస్యలు వివరిస్తున్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం, జూలై 18 : బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని శివారు కాలనీల అభివృద్ధికి సహకరించాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ గురువారం డివిజన్‌లోని పలు కాలనీల్లో పర్యటించి సమస్యలను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. డివిజన్ చివరన ఉన్నందున కొత్త కాలనీలు ఏర్పడుతున్నాయన్నారు. ఆయా కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. చాలా ప్రతిపాదనలు పంపామని, వాటికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీసీ సువర్చల, ఈఈ రమేశ్‌బాబు, ఏసీపీ పావన్, డీఈ దామోదర్‌రావు, జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**ఆలయ నిర్మాణానికి రూ.25 లక్షల విరాళం**



అయ్యప్ప దేవాలయానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ టీచర్స్ కాలనీలోని అభయాంజనేయ దేవస్థానంలో నిర్మించనున్న అయ్యప్ప దేవాలయానికి శ్రీ రామ సుబ్రహ్మణ్యం శర్మ రూ.25 లక్షల విరాళాన్ని అందజేశారు. బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, రేణుకా రాజరాజేశ్వరి పీఠం నవీన్ శర్మల సమక్షంలో చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో వల్లపురెడ్డి, వెంకటర్‌రెడ్డి, గణేశ్, కొండల్‌రెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



అన్నదానం చేస్తున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గుప్త

మన్సూరాబాద్, జూలై 18: ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మానసిక ప్రశాంతత నెలకొంటుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త తెలిపారు. ద్వాదశిని పురస్కరించుకుని నాగోల్, కోఆపరేటివ్‌బ్యాంకు కాలనీలో ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల స్వప్న, సాయితేజ, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలిక పై లైంగికదాడి

బడంగ్‌పేట,జూలై18: బాలిక పై లైంగికదాడి సంఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం.. బీహార్ నుంచి జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చి బడంగ్‌పేటలో నివాసముంటున్న బాలిక తల్లిదండ్రులు టిఫిన్ సెంటర్ నడిపిస్తుంటారు. బడంగ్‌పేటకు చెందిన రాకేశ్ అలియాస్ రింక్ పాన్ షాప్ నడిపిస్తున్నాడు. కాగా బాలిక కుటుంబం రాకేశ్ కుటుంబం ఒకే అపార్టు మెంటులో ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. రాకేశ్ బాలికను లోబర్చుకొని కొంత కాలం నుంచి లైంగిక దాడి చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. బాలికకు ప్రెగ్నెన్సీ రావడంతో పెండ్లి చేసుకోమని అడగడంతో రాకేశ్ ముఖం చాటేశాడు. జరిగిన సంఘటన పై బాలిక తల్లిదండ్రులకు వివరించింది. తల్లిదండ్రులు మీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు మీర్‌పేట పోలీసులు రాకేశ్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## డివిజన్‌ను తీర్చిదిద్దుతా

**కాప్రా, జూలై 18:** డివిజన్‌ను నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఆ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్‌ముదిరాజ్ తెలిపారు.డివిజన్ పరిధిలోని నవోదయనగర్ కమ్యూనిటీహాలు వద్ద కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రికల్ విద్యుత్ స్తంభం పనులను కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకులు గురువారం పర్యవేక్షించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రవీణ్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

**NOTICE**

**IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD**

**O.S. No. 3131 OF 2024**

Between:
Smt. PASUMARTI SUDHA KUMARI & OTHERS ...Plaintiffs
AND
1. The Tahsildar, Saidabad Mandal, Hyderabad
2. To all concerned ...Defendants

To,
ALL CONCERNED
...Defendant No.2

Please take notice that the above named Plaintiffs filed a suit for Declaration to declare the Plaintiffs are the legal heirs of Late Pasumarti Lakshminarasimha Prasad and the same is stand posted to **08-08-2024** if any body having any objection in the above suit, appear at 10.30 a.m. before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law.

**(BY ORDER OF THE HON'BLE COURT)**

**Sd/- A . BALA BHARATHI**,
Advocate,
Office at Plot No. 170 &17,
Sri Veeranjaneya Colony,
Sahebnagar, Vanasthalipuram,
Hyderabad-500070

**FINAL CALL**

That it is the final call to Mr. Shanthi Babu, S/o. Babu Rao, Age: 62 y., Occ: Business, R/o. H.No. 29 393, Keshava Nagar, Neredmet, Secuderabad to come and execute the Registered Sale Deed infavour of my client Sri M.S.V. Prasad who entered in to Agreement of sale and received and acknowledged payment of Rs. 30,00,000/-( Rupees thirty lakhs only) through a separate receipt on 13-03-2024 towards the sale consideration of Plot No's. 30& 31, admeasuring total of 400 Sq.yards or equivalent to 334.45 Sq.meters in Sy.No's. 133/1 & 133/2, situated at Balapur Village, Balapur Mandal, Ranga Reddy District, under Badangpet Municipality, Telangana. On behalf of his Daughters purchased in the Name of Minors at the time of purchase of above said Schedule of property and also received further payment through RTGS and now he obtained required construction permissions from Municipality and handed over the same to my client and demanded to pay the balance sale consideration that the very agreement of sale is very clear that the balance sale consideration will be paid at the time of registration though as per your request, my client has paid some of the sale consideration through RTGS, that surprisingly you are avoiding to complete the process of registration without nay valid reason, now finally requesting Mr. Shanthi Babu to come and execute the Register Sale Deed in favour of my client with in (3) days by receiving the remaining balance sale consideration from the Date of receipt of this paper publication failing which my client will approach the appropriate forum for redressel and exercise the remedy under both in Civil and Criminal and you will be held responsible for consequences arising thereof

**SCHEDULE OF PROPERTY**

All that the area of Plot No's. 30& 31, admeasuring total of 400 Sq.yards or equivalent to 334.45 Sq.meters in Sy.No's. 133/1 & 133/2, situated at Balapur Village, Balapur Mandal, Ranga Reddy district, under Badangpet Municipality, Telangana.

**P.N. ARUN KUMAR, Advocate**
Office # 41, Road No. 4, Ayyappa Society,
Madhapur, Hyderabad, **Ph: 9948014699.**
Date: 19-07-2024, Hyderabad.